ఆత్మీయావసరములలోనున్న తోటి క్రైస్తవులకును క్రైస్తవుడు సహాకరించును (I థెస్స 5:14; గలతి 6:1).

## క్రైస్తవుడు ఇతరులకు సువార్తను బోధించును

మానవజాతిని రక్షించగల యేసుని గూర్చిన (మత్తయి 28:18; మార్కు 16:15) సువార్తను బోధించుటయే మహోన్నతమైన ప్రేమ (రోమా 1:16). సువార్త ఒకరికి మరొకరు (అ.కా. 8:26), ఒకయింటివారు మరొక యింటివారికి (అ.కా. 20:28), బహిరంగ ప్రదేశములలోను (అ.కా. 17:19, మత సంబంధమైన కూటములలోను (అ.కా. 19:8), పాఠశాల గదులలోను (అ.కా. 19:9), ముద్రించబడిన వాక్యముగాను ( 2 పేతురు 3:1) బోధించబడవలెను. రక్షింపబడనివారికి సువార్తనందించుటకు ఈ మార్గములు, మాదిరికరమైన జీవితము శక్తివంతమైన సాధనముగా నుండును. అపోస్తలులు మరియు మొదటి క్రైస్తవులను మాదిరిగా గైకొనుము (అ.కా. 5:41-42, అ.కా. 8:1-4).

## క్రైస్తవుడు పరిశుద్ధుడు

కొరింథిలోని క్రైస్తవులకు వ్రాయుచు పౌలు, "కొరింథిలోనున్న దేవుని సంఘమునకు అనగా క్రీస్తు యేసు నందు పరిశుద్ధ పరచబడినవారై పరిశుద్ధులుగా నుండుటకు పిలువబడినవారికి" (I కొరింథి 1:2) అని సంబోధించియున్నాడు. క్రైస్తవుడు పరిశుద్ధ పరచబడినవాడు, అనగా పరిశుద్ధ కార్యమునకు ఆత్మీయముగా వేరుపరచబడినవాడు క్రైస్తవుని పౌలు క్రీస్తునందు నూతన సృష్టి లేక జీవి అన్నాడు (2 కొరింథి 5:17), మరియు దేవుని పిల్లలు "సత్క్రియలు చేయుటకై క్రీస్తునందు సృష్టింపబడియున్నారని" (ఎఫెసీ 2:10) చెప్పియున్నాడు. కనుక క్రైస్తవుడు ఈ లోకములో పరిశుద్ధడును, దేవుని నామమునకు మహిమ ఘనతలు తెచ్చునట్లు ప్రత్యేకింపబడినవాడు (మత్తయి 5:16).

## క్రైస్తవుడు యెహోవా దేవుని యాజకుడు

పాత నిబంధనలో, యూదా కాలమందు, ప్రజలు అనుదినము మందిరములో దేవుని నారాధించునప్పుడు యాజకులు ప్రజలకు సేవజేసిరి (లూకా 1:8-10). ప్రధాన యాజకుడు సంవత్సరమున కొక్కమారు విమోచన దినమందు తన పాపముల కొఱకు ఇశ్రాయేలీయుల పాపముల కొఱకు బలియాగము చేయుటకు అతి పరిశుద్ధ స్థలములో ప్రవేశించును (లేవీ 16; హెబ్రీ 9:25; హెబ్రీ 10:1-4).

మనము జీవించియున్న ఈ క్రైస్తవ యుగమందు మన పాపప్రాయిచ్ఛిత్తార్థము బలియైన యేసుక్రీస్తు క్రైస్తవుల ప్రధాన యాజకుడు (హెబ్రీ 3:1; 4:15; 9:11-10:12). ప్రధాన యాజకుడుగా యేసుక్రీస్తు మన మధ్యవర్తి (I తిమోతి 2:5). దేవుని బిడ్డ యాజకుడు, రాజులైన యాజక సమూహములో సభ్యుడు (I పేతురు 2:9), యేసుక్రీస్తు మధ్యవర్తిత్వము ద్వారా, తన ఆరాధన నర్పించుటకు, యెహోవా దేవుని సింహాసనపు గదిలో ప్రవేశించును (హెబ్రీ 4:16).

## క్రైస్తవుడు దేవుని కుటుంబసభ్యుడు

సంఘమను ఆత్మసంబంధమైన తన కుటుంబములో యెహోవా దేవుడు తండ్రి (ఎఫెసీ 3:14-15; హెబ్రీ 10:9), యేసుక్రీస్తు పెద్దన్న (హెబ్రీ 2:11-12), క్రైస్తవులు సహోదరీ, సహోదరులు (మత్తయి 23:8 ? గలతి 6:1-2), క్రైస్తవుడు వెలుగులో నడుచునట్లు (దేవుని నీతి బోధననుసరించి), దేవునితోను తన పిల్లలతోను సహవాసము నందానందించును (I యోహాను 1:7). ఈ సహవాసమునందు క్రైస్తవుడు లోకము గ్రహించలేని, తెలియని ప్రేమను అనుభవించును (యోహాను 13:34).

దేవుని కుటుంబము అనేక సభ్యులతో కూడిన ఒక శరీరము (I కొరింథి 12:20; ఎఫెసీ 4:4), అదే ఆయన సంఘము (కొలస్స 1:18). అదే సంఘమునకు రక్షింపబడినవారు చేర్చబడిరి (అ.కా. 2:47) అది క్రీస్తు సంరక్షించు ఆయన శరీరము (ఎఫెసీ 5:23).

## క్రైస్తవుడు (ఆత్మీయముగా) క్రీస్తుకు వివాహము చేయబడియున్నాడు

బాప్తిస్మమిచ్చు యోహాను తాను క్రీస్తును కానని ఒప్పుకొన్నప్పుడు (యోహాను 3:28), తాను పెండ్లి కుమారుని స్నేహితుడనని, క్రీస్తే ఆ పెండ్లి కుమారుడని స్థిరపరచియున్నాడు (యోహాను 3:28-30). అపోస్తలుడైన పౌలు సంఘమును పెండ్లి కుమార్తెయని గుర్తించియున్నాడు. (I కొరింథి 11:2-3). పౌలు రోమీయులకు తెలియజేసినది "మనము దేవుని కొఱకు ఫలమును ఫలించునట్లు మృతులలో నుండి లేపబడిన క్రీస్తు అను వేరొకని చేరుటకై మీరును ఆయన శరీరము ద్వారా ధర్మశాస్త్రము విషయమై మృతులైతిరి" (రోమా 7:4). ఒకడు యేసుక్రీస్తు సువార్తకు విధేయుడైనప్పుడు అతని పాపములు క్రీస్తు రక్తము ద్వారా తొలగింపబడి, దేవుడు తన సంఘమునకు చేర్చును (అ.కా. 2:36-47) అదే యేసుక్రీస్తు పెండ్లి కుమార్తె!

దేవుని బిడ్డ మరణ పర్యంతము నమ్మకముగా నుండవలెను (ప్రకటన 2:10), అతనికి పరలోకమందు నిత్యజీవము వాగ్దానము చేయబడియున్నది (I థెస్స 4:16-18).

## క్రైస్తవుడైనందున పొందు దీవెనలు

క్రైస్తవుడైనందున అనేక దీవెనలున్నను, ప్రతి దీవెనను వివరించుటకు స్థలము చాలదు. అందు ముఖ్యమైన కొన్ని:

★ క్రీస్తునందున్న ఆత్మీయ దీవెనలు (ఎఫెసీ 1:3)

★ శోధన సమయములో సంరక్షణ (I కొరింథి 10:13)

★ భూమి మీద సమృద్ధి జీవము (యోహాను 10:10)

★ పరలోకమందలి నిత్యజీవ వాగ్దానము (యోహాను 14:1-4)

క్రైస్తవుడు వీటి నిమిత్తము, మరి అనేక దీవెనల నిమిత్తమును దేవునికి వందనీయుడైయున్నాడు. అవి ఆయన వెలుగులోనున్న ప్రకారము అతనిని వెలుగులో నడిపించును!

Tracts can be had from
CHURCHES OF CHRIST
RAMPACHODAVARAM - 533 288
E.G.Dt., A.P., SOUTH INDIA

This tract is translated by Bro. B.Ratnam
and Printed with permission of Bro.Thomas F.Eaves Sr.
at Willette Graphics, Rajahmundry.

# క్రైస్తవుడు ఎవరు ?

# WHO IS A CHRISTIAN ?

By
థామస్ ఎఫ్. ఈవ్స్ సీనియర్
*Thomos F. Eaves Sr.*